విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ఇంటర్‌పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పి. రాజాబాబు తనిఖీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా స్థానిక లేడీ యాంప్థిల్ కళాశాలలో పరీక్షల నిర్వహణ పరిశీలించినట్లు తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు 59 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 21,532 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యాశాఖ పరీక్షల నిర్వహణకు నిర్దేశించిన నియమావళి అనుసరించి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు మొబైల్ టీములు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షిస్తున్నయన్నార పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో కూడా విద్యార్థులకు గదులలో అవసరమైన వెలుతురు, విద్యుత్తు, ఫ్యాన్లు త్రాగునీటి సౌకర్యం కల్పించారని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు., మిగతా పరీక్షలు కూడా ప్రశాంతంగా జరుగుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు ఇంటర్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష జరుగుతున్నట్లు ఆర్ ఐ ఓ పి. రవికుమార్ కలెక్టరుకు తెలిపారు. డిస్ట్రిక్ట్ ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి.బి సాల్మన్ రాజు, డిస్ట్రిక్ట్ ఎగ్జామ్స్ కమిటీ మెంబర్ ప్రసాద్ శాస్త్రి, ప్రిన్సిపాల్ కళ్యాణి కలెక్టర్ వెంట ఉన్నారు.

చేపల చెరువుగా 'నాట్యపుష్కరిణి'!

-సకాలంలో విడుదల కాని నిధులు
-వాగ్దానాలకే పరిమితమైన హామీలు
-నిర్మాణానికి దృష్టి పెట్ట(లే)ని ప్రభుత్వం

విశాలాంధ్ర-కూచిపూడి : స్థానిక నాట్యపుష్కరిణి (వేదాంతం వారి ధర్మ చెరువు) కొంత కాలంగా నిరుపయోగంగా ఉండి ప్రస్తుతం చేపల చెరువుగా మారింది. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూచిపూడి అభివృద్ధికి, నాట్యారామంకు రూ.100 కోట్లు ప్రకటించారు. దీని చైర్మన్‌గా అప్పట్లో కూచిపూడి గ్రామాన్ని దత్తత తీసుకోన్న ప్రవాస భారతీయులు, సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కూచిభొట్లఆనంద్‌ను నియమించారు. ఈ నేపథ్యంలో కూచిపూడి అగ్రహారంలోని వేదాంతం వారి ధర్మ చెరువును నాట్య పుష్కరణిగా తీర్చిదిద్దడానికి నడుం బిగించారు. ఆయన హయాంలో 2016 ప్రాంతంలో మాజీ సర్పంచులు అయిన వై.కే.డి. ప్రసాదరావు, పెనుమూడి కాశీ విశ్వనాథం, యువ నాట్యచార్యులు, కళాకారులు, గ్రామస్తులు పర్యవేక్షణలో పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. తొలి విడతగా ఒకటి నుంచి రెండు కోట్ల లోపు నిధులు విడుదల చేశారు. దీనితో కొన్ని పనులు పూర్తి చేసిన నిధులకొరతతో అసంపూర్తిగానే మిగిలింది. కొంతకాలానికి రెండో విడతగా మూడు కోట్ల వరకు నిధులు విడుదల చేశారు. ఈ మొత్తం నిధులతో చెరువు పూడికలు తీయడం, చుట్టూ భారీ స్థాయిలో పాలిష్ రాయితోమెట్లును సైతం నిర్మించి మిగిలిన పనులను చేయకుండా వదిలేయడంతో అది నేటికీ అసంపూర్తిగానే దర్శనమి స్తోంది. అదే సమయంలో కూచిపూడిలోని శ్రీసిద్ధేంద్ర యోగి నాట్యకళా పీఠంలో శిక్షణ పొందిన యువ నాట్యాచార్యులుసైతం పుష్కరణ చెరువులో నడయాడారు. ఈ విధంగా భారీగా లోతుగానున్నచెరువు, నాట్య పుష్కరిణికి ఏర్పాటు చేసిన మెట్లు ప్రమాదం భరితంగా మారటమే కాకుండా మందుబాబులకు, అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయని విమర్శలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. నాట్యారామం ఏర్పాటుకు సుమారు 40 నుంచి 50 ఎకరాలు పొలాలను సైతం జిల్లాస్థాయి రెవెన్యూ అధికారులపరిశీలనకే ఎప్పటికప్పుడు పరిమితమైంది. దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతలు సంపాదించి ఎంతోమందిఉన్నతులైన నాట్యనిష్ణాతులను తరతరాలుగా అందిస్తూ వచ్చిన కూచిపూడి (నాట్యం) రాజకీయ నాయకుల వాగ్దానాలప్రచారాలకే పరిమితమైందని దీనిపై ఏ ఒక్క ప్రజా ప్రతినిధి దృష్టి పెట్టి(ద్దున్న)నదాఖలాలు కనుచూపు మేర కానరావడంలేదనేవిమర్శలు కోకొల్లలుగా వినవస్తున్నాయి. ఏది ఏమైనా మరొక రెండు నెలల్లో జరిగే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కైవసం చేసుకునే నేతలు పీఠం ఎక్కిన తర్వాత దీనిపై దృష్టి సారించి అభివృద్ధి పరిచి నాట్య పుష్కరిణికి, నాట్యారామం పునరుద్ధరించి జీవం పోయాలని కళాకారులు పలువురు ఆకాంక్షిస్తున్నారు.

'కరపాటి' సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-మచిలీపట్నం : కార్మికుల కష్టాన్ని తన కష్టంగా భావించి సమస్య పరిష్కారం దిశగా పయనించే వ్యక్తి మన కరపాటి సత్యనారాయణ అని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు అన్నారు. స్థానిక మోదుమూడి శ్రీహరిరావు భవనంలో మంగళవారం కరపాటి సత్యనారాయణ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు తాడిపర్తి రామకృష్ణ అధ్యక్షతన సంతాపసభ నిర్వహించారు. సత్యం చిత్రపటానికి గుర్రం వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సత్యనారాయణ కార్మికుడిగా చేరిన తొలి రోజుల్లో సక్రమైన జీతాలు లేక అన్ని కష్టాలు పడ్డ వ్యక్తిని, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని, మన యూనియన్‌లోకి అతని తీసుకున్న రోజు నుంచి ఈరోజు వరకు యూనియన్ కోసం అతను చేసిన సేవలు మరువలేమని, మనందరం గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. సత్యం జీవితంలో అధికారులను, కార్మికులను వార్డు ప్రజలను మెప్పించిన వ్యక్తిని ఆయన కొనియాడారు. యూనియన్ సీనియర్ నాయకులు గుర్రం వెంకటేశ్వరావు మాట్లాడుతూ కష్టపడే తత్వం కలిగిన వ్యక్తిగా అతను గుర్తించి మన మున్సిపల్ యూనియన్ సభ్యునిగా తీసుకున్నారని, యూనియన్ బలోపేతం చేయడం కోసం అతను చేసిన కృషి మరువలేనిదని అతను అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన కోరారు. మున్సిపల్ యూనియన్ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ చిన్ననాటి నుండి సత్యనారాయణని చూసి చాలా నేర్చుకున్నానని, పనిపై అయనకున్న నిబద్ధత ఎంతో ఆకర్షించిందని, అందుకనే యూనియన్ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని, ఆయన అడుగుజాడల్లోనే వెళ్లి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరావు మాట్లాడుతూ సత్యాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని, అతను యూనియన్ కోసం పాటు పడిన వ్యక్తిగా మనం గుర్తించి అతను ఆశయం కోసం మనందరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ సత్యం మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అతని ఆశయ సాధన కోసం మనందరం కట్టుబడి ఉండాలని అలాగే వారి కుటుంబానికి మనం అండగా నిలబడి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు ఒడుగు రత్నకుమారి, సీపీఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్యకుమార్, నాయకులు మోదుమూడి నాగరాజు, మున్సిపల్ యూనియన్ కార్మికులు యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, తురక లక్ష్మయ్య, కె.రవి, మౌలాలి, కర్నాటి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా గళం విజయవంతం : రావి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో నిర్వహించిన మహిళా గళం సభను జయప్రదం చేసిన కృష్ణాజిల్లా లోని ఏడు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు స్వర్ణలత, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అరాచక పాలనపై విసిగిపోయిన మహిళలు వైసిపి నాయకులను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఎం.ఇందిరా, పట్టణ టిడిపి అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు రమ్య, మద్దాల సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో సురక్షిత ప్రయాణం

ఆర్టీసీ సంస్థ చైర్మన్ మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రజా రవాణాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సకల సౌకర్యాలను కల్పిస్తూ, అభివృద్ధి పథంలో రాష్ట్ర ప్రజా రవాణా సంస్థ ముందంజలో ఉందని రాష్ట్ర ప్రజా రవాణా సంస్థ అధ్యక్షుడు అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నారు. మండల ప్రధాన కూడలిలో ఉన్న బంటుమిల్లి బస్‌స్టాండు అభివృద్ధి పనులకు సంస్థ మంజూరు చేసిన రూ.40 లక్షల పనులకు మంగళవారం ఏపీయస్ ఆర్టీసి సంస్థ రీజినల్ చైర్మన్ పిన్నెంటి మహేష్ ఆధ్వర్యంలో చైర్మన్ అబ్బిరెడ్డి మల్లిఖార్జునరెడ్డి, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు, వైసీపీ పెడన నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పాల రాము పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పలు ప్రాంతాలలో ఉన్న బస్‌స్టాండులను అభివృద్ధి చేసి వాటి ద్వారా సంస్థకు ఆదాయం చేకూర్చే విదంగా ప్రయత్నాలు సాగిస్తున్నామన్నారు. ఏపీయస్ ఆర్టీసీ సంస్థ తరుపున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయడం, బస్ స్టాండు ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్సులు ఏర్పాటుచేసి సంస్థకు అదాయాన్ని పెంచటమే కాకుండా ప్రజా రవాణాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సుఖప్రయాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. బంటుమిల్లి బస్‌స్టాండు సమీపంలో కొద్ది రోజుల క్రితం పెట్రోల్ బంకును నిర్మించామని అన్నారు. వర్షాకాలం వస్తే వర్షపు నీటితో బస్ స్టాండు ఆవరణ నిండిపోతుందని, ప్రయాణికులను చాలాఅవస్థలు పడుతున్నారని రీజినల్ చైర్మన్ మహేష్ తమ దృష్టికి తీసుకువచ్చారని, వెంటనే బస్ స్టాండు చుట్టు సీసీ రోడ్డును నిర్మించేందుకు రూ.40 లక్షలు మంజూరుచేశారని అన్నారు. బస్టాండు చుట్టూ ఖాళీ ప్రదేశంలో షాపింగ్ కంప్లెక్సును ఏర్పాటుచేస్తే ఆదాయం బాగుంటుందని ఉప్పాల రాము తిరుమలరావు దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి త్వరలోనే విదంగా షాపింగ్ కాంప్లెక్స్ పనులకు నిధులను మంజురయ్యేలా చూస్తామని సంస్థ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, సంస్థ ఎండీ ద్వారకా తిరుమలరావు హమీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల ఎంపిపి వెలివెల తారా శశిజ్యోష్ను కృష్ణ, (చినబాబు) జడ్పీటిసి మలిశెట్టి వెంకటరమణ, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు స్థనం మహేష్, మలిశెట్టి రాజాబాబు, మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు పాలడుగుల బాబురావు, కందుల నాగేశ్వరరావు, మల్లేశ్వరం ఎంపిటిసి పెపెటి వీరబాబు, ఆర్టీసీ ఉన్నతాధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణపై కాజ గ్రామంలో మంగళవారం కూచిపూడి ఎస్సై టి.శ్రీనివాస్ ప్రజలకు అవగాహన కల్పించారు. కాజలోని నాలుగు కూడళ్ళసెంటరు వద్ద ప్రసంగిస్తూ ఎన్నికల సమయం తక్కువగా ఉండటం వల్ల ప్రజలు సమయస్ఫూర్తిగా వ్యవహరించి ఏ విధమైన అల్లర్లు జరగకుండా చూసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గ్రామాలలో బెల్ట్ షాపులను కొనసాగించకుండా చూడాలని కోరారు. గ్రామ పెద్దలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగటానికి సహకరి0చాని కోరారు. అంతకు ముందుగా పద్దారాయుడు తోటలో పోలియో కేంద్రాలను సిబ్బందిలో కలసి పరిశీలించారు.

కేయూ పరిశోధనా విద్యార్థికి ఫెలోషిప్

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : కృష్ణా విశ్వవిద్యాలయం: కృష్ణా విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగం పరిశోధనా విద్యార్థి ఎం నిషాంత్ జాతీయ పరిశోధన ఫెలోషిప్ కు అర్హత సాధించాడు. నిషాంత ను ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి, రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు అభినందించారు. ఆఫ్రికా దేశాల్లో నల్ల జాతీయులు(బ్లాక్స్) పట్ల చూపుతున్న వివక్షత పై చేసిన పోరాటానికి గాను నోబుల్ బహుమతి పొందిన టాంజానియా దేశస్థుడు అబ్దుల్ రజాక్ గున్ రహ పై డా. బి. రాజు పర్యవేక్షణలో నిశాంత్ పరిశోధన చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో పరిశోధనా విభాగం సమన్వయకర్త డా ఎస్ ఉషా, పరీక్షల నియంత్రణ అధికారి డా. కిరణ్ కుమార్, సి డి సి డీన్ డా. రామ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడలోని 2టౌన్ పరిధిలో మంగళవారం కేంద్ర బలగాల కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా డియస్‌పి పి.శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుడివాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. గుడివాడ సబ్ డివిజన్ 287 విభాగానికి చెందిన 92 మందిని కేటాయించారన్నారు. గుడివాడ, పామర్రు నియోజకవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాలు, వార్డుల్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించి ప్రజలకు భరోసా కల్పిస్తారన్నారు. ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితిలను కేంద్ర బలగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాయన్నారు. కవాతులో సిఐ దుర్గారావు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ బీసీ సభకు తరలిన నాయకులు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మంగళవారం జయహో బీసీ సదస్సుకు వెలాదిగా తరలి వెళ్లిన బీసీ సంఘీయుల కార్లు, బస్సులు, బైక్‌లు మొత్తం 400 వాహనాలకు జెండాను ఊపి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌లు మాట్లాడుతూ సదస్సుకు గుడివాడ నుండి తరలివెళ్లిన 5వేల మంది బీసీ సంఘీయులకు వెళ్ళాడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర-మచిలీపట్నం: స్థానిక సెంట్ ఫ్రాన్సిస్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగింది. సుమారు 37 సంవత్సరాల కాలంలో 1977 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకోవడం ఇది మూడవసారి. ఉప్పొంగిన ఉత్సాహంతో ఆలింగనం చేసుకుంటూ తరగతి గదుల్లో కలియతిరిగారు. అల్లరి చేష్టలు గుర్తు తెచ్చుకుంటూ కడుపుబ్బా నవ్వుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. గురువుల ఆశీర్వచనంతో నే తాము ఉన్నతస్థితికి చేరుకున్నామని తమ మనోభావాలను వ్యక్తపరిచారు. మీరు ఎంత ఎత్తుకు ఎదిగినా తమకు విద్యార్థులేననీ, మీ ఎదుగుదలచూసి ఎంతో సంతోషిస్తున్నామనీ, సమాజాభివృద్ధికి చేతనైన సాయం అందించాలంటూ గురువులు తమ అమూల్యమైన సందేశాన్నిచ్చారు. ఫాదర్ స్వామినాథం మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఆర్‌సీఎం విద్యా సంస్థల గొప్పదనాన్ని చాటుతున్న విద్యార్థులను అభినందించారు. గురువుల పట్ల భక్తిభావాలు చూపిన విద్యార్థులను ఆశీర్వదించారు. బరువెక్కిన హృదయాలతో పూర్వవిద్యార్థులు బైబై చెప్పుకుంటూ వెనుతిరిగారు. శ్రీనివాస్, సమర్థ్ బేగ్, రమేష్, మనోజ్, ప్రభాకర్, నారాయణ పర్యవేక్షణలో జరిగిన సమ్మేళనంలో పెద్దఎత్తున విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

రూ.61.80 లక్షలతో సచివాలయం, ఆర్బీకేల నిర్మాణం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని కౌతవరం గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నాని మంగళవారం సాయంత్రం విస్తృతంగా పర్యటించారు. గ్రామ సెంటర్లో ఎమ్మెల్యే కొడాలి నానికు గజమాలలు వేస్తూ, పూల వర్షం కురిపిస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు.గ్రామస్తులు, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నాని ర్యాలీగా పర్యటన చేపట్టారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ఎమ్మెల్యే కొడాలి నాని గ్రామ పర్యటన కొనసాగించారు. ముందుగా రూ.61.80లక్షలతో గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్ర భవనాలను ఎమ్మెల్యే కొడాలి నాని ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, స్వర్గీయ వైయస్సార్,ఎన్టీఆర్, సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాలకు ఎమ్మెల్యే కొడాలి నాని పూలమాలలతో ఘన నివాళులర్పించారు.దారి పొడవున మంగళ హారతులు ,పూలమాలలతో మహిళలు ప్రజానీకం ఎమ్మెల్యే నానికు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన సాతులూరి అవినాష్ అనే యువకుడికి ఎమ్మెల్యే కొడాలి నాని 3 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. అనంతరం గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో అయన పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎంపీపీ కొడాలి సురేష్,మండల వైసీపీ కన్వీనర్ సాయన రవి, కౌతవరం పిఎసిఎస్ డైరెక్టర్ వడ్లమూడి చిన్ని, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ పడమట సుజాత ఎంపీటీసీలు ఈడే లక్ష్మి, చీర దుర్గాభవాని, మండా దిలీప్,మెరుగు నాగేంద్రం,సర్పంచ్ వీర్నాల లక్షణరావు, మండల వైఎస్సార్ సీపీ నాయకులు బాడిగ నాని, కొండపల్లి కుమార్ రెడ్డి, మహమ్మద్ ఖాసిం ఆబు, మట్టా కమల, కనుమూరి రామిరెడ్డి, దుగ్గిరాల శేషు, కోటప్రోలు నాగు, మండల యూత్ అధ్యక్షుడు గుడే రవి, మండల సోషల్ మీడియా కోకోన్వీనర్ వాలి ప్రవీణ్ ,ముక్కు సోమేశ్వరరావు, అల్లు రామంజనేయులు, పిన్నమనేని రాఘవేంద్ర, సాయన హరి,కోటప్రోలు బాబురావు, శేషం గోపి, చంద్రాల సర్పంచ్ కాలిశెట్టి అర్జున్ రావు, నిమ్మగడ్డ కుటుంబరావు,అల్లూరి ఆంజనేయులు, కొడాలి సుధాకర్, కిషోర్ నాయుడు, పెనుమాల రంగారావు, ఎండి బాజీ, ముత్యాల సాంబయ్య, పాలడుగు రాంప్రసాద్, వల్లూరుపల్లి సుధాకర్, కసుకుర్తి బాబ్జి, తాళ్లూరి మాధవ్ మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పెదపారుపూడి : స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం గం3:00 లకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతున్నందున అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో తప్పక హాజరు అవ్వాలని ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి తెలిపారు.

జయహో బీసీ సభకు తరలిన నేతలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ వద్ద జయహో బీసీ సభకు పెదపారుపూడి మండలం నుంచి బీసీ సోదరులు ప్రత్యేక వాహనాలతో భారీ సంఖ్యలో తరలి వెళ్లినట్లు పామర్రు నియోజకవర్గ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి దానబోయిన వెంకటనారాయణ, మండల శాఖ అధ్యక్షుడు దేవర శ్రీనివాసరావు (నాని) ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. టిడిపి లీగల్ విభాగం మండల శాఖ అధ్యక్షుడు గొరిపర్తి రవికుమార్, మండల కార్యదర్శి గోవాడ రాంబాబు, నాయకులు సభకు తరలిన వారిలో ఉన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో ప్రథమ స్థానం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ నేషనల్ ఓ పెన్ కరాటే డె ఛాంపియన్ షిప్ 2024 వారు నిర్వహించిన కరాటే పోటిలలో స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాలతో విజయదుంధుబి మోగించారని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు .ఈ నెల 3 తేదిన గుంటూరు జిల్లా చిలకలూరి పేట వాసవి గ్రాండ్ ఏసీ మోడ్రన్ షాపింగ్ మాల్ నందు ఎల్ కె ఫినాకోషి షోటోకన్ కరాటే డె ఇండియన్ ఆసోసియేషన్ వారు నిర్వహించిన జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ నేషనల్ ఓ పెన్ కరాటే డె ఛాంపియన్ షిప్ 2024 వారు నిర్వహించిన కరాటే లో వివిధ రాష్ట్రాల నుండి ఈ పోటిలలో దాదాపు వేయి మంది విద్యార్థులు పాల్గోన్నారన్నారు. కోచ్ స్థనం వెంకటేశ్వరరావును డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

అధికార పార్టీతో పోరు

విశాలాంధ్ర-కూచిపూడి : త్వరలో జరగనున్న ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా జనసేన పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న తనను ఆదరించి అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్లకుమార్.రాజా పేర్కొన్నారు. ఆయన మొవ్వ మండలంలోని అయ్యంకి గ్రామంలో మంగళవారంనుంచిప్రారంభించిన పల్లెబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తానేమిటో అభివృద్ధితో నిరూపించుకుంటానని స్పష్టం చేశారు. వైసీపీ రాక్షస పాలన అంతమొందించేందుకు రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈనెల 7న అయ్యంకి అడ్డ రోడ్డు సమీపంలోజరిగేప్రజాగళంకు అభిమానులు తరలి రావాలని కోరారు. వర్ల కుమార్ రాజా తో పాటు నాయకులు నన్నపనేనివీరేంద్ర, లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాసు, తాతా దుర్గాప్రసాద్, తాతి నేని పూర్ణచంద్రరావు, తాతా నారాయణరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, మండవ వెంకటేశ్వర,మండవ శ్రీకృష్ణ, పామర్తి నాగేశ్వరరావు, రాజులపాటి పెద్ద మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తం

విశాలాంధ్ర -కూచిపూడి : ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని మొవ్వ తహాశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి సూచించారు. మొవ్వ కార్యాలయంలో మంగళవారం ఎస్.ఐ టి. శ్రీ నివాస్ లో మాట్లాడుతూ సమస్యాత్మకంగా గల పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయవలసిన భద్రతపై సమీక్షించారు. అదే విధంగా ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనల ప చర్చించారు. నిడుమోలు, కోళ్ళ పాలెం ,అయ్యంకి, యద్దనపూడి, కోసూరు, బార్లపూడి తదితరపోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ప్రహారీలపై చర్చించారు. ఈ విడత నిర్వహించే ఎన్నికలు రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోనే అవకాశముందని ఈ దశలో ఉద్యోగులు అప్రమత్తంగా ఉండిఏవిధమైన అవాంఛనీయమైనఘటనలుజరగకుండానూచించారు.

విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర -కూచిపూడి : మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలోని విద్యార్థులకు విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాలలో జెకెసి ద్వారా నిర్వహించిన జాబ్ మేళాలో 9 మంది విద్యార్థులురెండు కంపెనీలలో ఎంపికైనారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఆర్ పద్మ ఫణి (డోమినీర్), డి దయాకర్, ఎం ప్రసాద్, కే నాని, ఎన్ సుకుమార్, ఎం రవీంద్ర, జై శ్రీ మంజునాథ్, ఎస్ వి వి అభిరామ్, డి సిద్ధార్థ, ఎస్ అఖిల్ (ఫోర్టు) లకు ఎంపికైనారని ఆమె వివరించారు. ఈ విద్యార్థులను కళాశాల జేకేసి కోఆర్డినేటర్ డాక్టర్ ఏవివివిమల్లేశ్వరమ్మ, జెకెసి సభ్యుడు జె రాజేష్ ప్రిన్సిపాల్ తో కలిసి అభినందించి నియామకపు పత్రాలు అందజేశారు.

గ్రామపంచాయతీ కార్యాలయం-దాలిపర్రు
టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా ఘంటశాల మండలం, **దాలిపర్రు** గ్రామ పంచాయతీలో **2024-2025వ సంవత్సరమునకు** ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు రోజువారి కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున **ది.12-03-2024 వ తేదీ ఉదయం గం॥11.30 ని॥లు నుండి 1.30 గం॥లకు** వరకు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును మరియు అదేరోజున **మధ్యాహ్నం 02.00 గం॥లకు** అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పోస్టు వివరములు	వ్యక్తులు	టెండరు కాలము	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఆఫీస్ పని నిమిత్తం	01	ది.01:04:2024 నుండి 31:03:2025 వరకు	రూ.1,000 లేదా తత్సమానమైన హామీ పత్రం
2.	రక్షిత మంచినీటి సరఫరా మోటర్ ఆపరేషన్ మరియు వీధిలైట్లు రిపేరు కం. స్విచ్ బోర్డు ఆపరేటర్	01	"	

గమనిక : సదరు టెండరు విషయములో గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధుల నిల్వను బట్టి పేమెంటు చేయబడును.

సం/- దొకిపర్తి శాంతకుమారి, సర్పంచ్, దాలిపర్రు
సం/- ఎన్.శ్రీలక్ష్మి కృష్ణవేణి, కార్యదర్శి, దాలిపర్రు

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

రాజకీయ పార్టీల నేతలతో కమిషనర్ సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిదులు ప్రతిపాదించిన అంశాలపై అధికారులు తీసుకున్న చర్యలుపై వివరించారు. అనంతరం నియోజకవర్గం పరిధిలోని 26 పోలింగ్ కేంద్రాల పేర్లలో నెలకొన్న స్వల్ప సవరణల జాబితా కమిటీ ముందు ఉంచగా రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ ఆమోదాన్ని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధి నవనీతం సాంబశివరావు, వైసీపీ ప్రతినిధి సుందర్‌పాల్, సీపీఐ ప్రతినిధి నక్కా వీరభద్రరావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్సార్, నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ.ప్రసాద్, ఎస్ఈ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు ఈవీఎంల వినియోగం

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి తో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలను చైతన్యవంతులను చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు ఈసీఐ నిబంధనలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలను ఉపయోగిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు, ప్రజలకు అవగా హన కల్పించేందుకు ప్రస్తుతం వినియోగిస్తున్న మూడు ఈవీఎంలకు అదనంగా మరో మూడు ఈవీఎంలను మంగళవారం కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గొల్లపూడిలోని ఈవీఎం గోదాము నుంచి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ప్రజలు, యువతను ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యవంతు లను చేసేందుకు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు నిబంధనలను అనుసరించి ప్రస్తుతం మూడు ఈవీఎంలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేయడంతో పాటు అధికారులకు మరిన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉన్నందున అవసరం మేరకు అదనంగా మరో మూడు ఈవీఎంలను ఈసీఐ నిబంధనల ప్రకారం అధికారులకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అప్పగించడం జరిగిందన్నారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రణాళిక ప్రకారం జన జాగృతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని అదే విధంగా అధికారులకు నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

ఆయాల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తిరువూరు: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాల సమస్యల మీద మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు తిరువూరు ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా చేశారు. ఈ ధర్నాలో సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు మాట్లాడుతూ ఆయాలు ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేస్తున్నారని, వారికి ఇచ్చేది రూ.6 వేలు మాత్రమే జీతం ప్రభుత్వం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారి వేతనాన్ని పెంచాలని, 108 జీవో ప్రకారంగా రూ.11,500 ఆయాలకు వేతనం ఇవ్వాలని ఒకసారి నియమించిన తర్వాత వారిని తొలగించకుండా, జీవో ప్రభుత్వం ఇవ్వాలని, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా వారిని పనిచేయించుకోవాలని, అత్యవసర సమయాల్లో రెండు రోజులు నెలకి సెలవులో ప్రభుత్వం వారికి మంజూరు చేయాలని అలాగే ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రెండు జతల యూనిఫామ్ చీర జాకెట్లు ఆయాలకు సంవత్సరానికి రెండు జతలు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న జీతాలు కూడా వెంటనే ఇవ్వాలని జనవరి, ఫిబ్రవరి నెల జీతాలు కూడా పెండింగ్‌లో ఉన్నందున వాటిని కూడా విడుదల చేయాలని త్యాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్‌కే నాగుల్ మీరా, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె మీరా కార్పెంటర్, ఏటీసీ కార్యదర్శి మాలపాటి ఉదయ్, జే దానయ్య, ఏఐటీయూసీ నాయకులు, ఆయాల సంఘాల నాయకులు బొప్పిలక్ష్మి, నాగుల్ మీరంబి, కే లక్ష్మి, గార్లపాటి ధనలక్ష్మి, పి కుసుమ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన వైద్యాధికారి!

ఆసుపత్రి వద్ద గ్రామస్తుల ఆందోళన... పోలీసుల అదుపులో నిందితుడు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తెలంగాణా రాష్ట్రానికి చెందిన వైద్యాధికారి విస్సన్నపేటలో ఒక మహిళను లైంగికంగా వేధించిన ఘటన ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేటలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... తెలంగాణాలోని సత్తుపల్లి డివిజన్ వైద్యాధికారి (డిప్యూటీ డీఎంహెచ్‌వో)గా పనిచేస్తున్న డాక్టర్ టీ.సీతారాం విస్సన్నపేటలో ఒక ప్రైవేటు ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో విస్సన్నపేట రాజీవ్‌నగర్‌కు చెందిన ఒక మహిళ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి, శస్త్రచికిత్స చేయించుకోగా, ఆమె సోదరి రోగికి సహాయకారిగా ఆసుపత్రిలో ఉన్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి రోగి వద్ద ఉన్న మహిళను నిందితుడు తన గదికి పిలిపించి, అసభ్యంగా ప్రవర్తిస్తూ, అభ్యంతరకరంగా వ్యవహరించారు. భయాందోళనతో బాధితురాలు అక్కడి నుంచి పారిపోయి భర్త వద్దకు చేరి, విషయం వివరించగా, మంగళవారం ఉదయం బాధితురాలి భర్త, మరికొందరు గ్రామస్తులు అక్కడికి చేరుకుని, ఆందోళన చేశారు. ఈలోగా వైద్యుడు చేసిన నిర్వాకం సోషల్‌మీడియా ద్వారా బయటకు రావటంతో పెద్దఎత్తున స్థానికులు అక్కడికి చేరుకుని, బాధితురాలికి మద్ధతు తెలిపారు. ఈ క్రమంలో ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన వైద్యుడికి గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. కొన్ని రాజకీయపార్టీలు, కులసంఘాలకు చెందిన నేతలు ఇక్కడికి చేరుకుని రాజీకి విఫలయత్నాలు ప్రారంభించగా, ఇది గమనించిన బాధితురాలు కాల్‌సెంటర్ ద్వారా పోలీసుశాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందించటంతో పోలీసులు రంగప్రవేశం చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకుని, బాధితురాలి నుంచి వాంగ్మూలం నమోదు చేసుకుని, విచారణ చేపట్టారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వైద్యుని ధృవీకరణలు రద్దు చేసి, కఠినచర్యలు తీసుకోవటంతోపాటు తెలంగాణా ప్రభుత్వం విధుల నుంచి తొలగించాలని పలు ప్రజాసంఘాల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

విస్సన్నపేటలో సంఘటన జరిగిన ఆసుపత్రి, నిందితుడు డా.సీతారాం

జై భారత్ మహిళపై దాడికి చేస్తారా?

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రజాస్వామ్యంలో పోటీ చేసే వారిపై నైతికంగా గెలవాలి గాని, భౌతికంగా దాడులు చేస్తారా? జైభారత్ నేషనల్ పార్టీ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థినిపై దాడికి తెగబడతారా ఖబడ్దార్..అంటూ జైభారత్ నేషనల్ పార్టీ నాయకులు హెచ్చరించారు. జై భారత్ నేషనల్ పార్టీ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థిని, రాయలసీమ మహిళా కో-ఆర్డినేటర్ నెల్లూరు మునిలక్ష్మిపై హత్యాయత్నాన్ని ఖండిస్తూ మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్ వద్ద జై భారత్ ప్రతినిధులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట రామారావు మాట్లాడుతూ మునిలక్ష్మిపై దాడి, ప్రజాస్వామ్యంపై దాడి, రాష్ట్రంలో గూండాయిజాన్నినిరసిస్తున్నామన్నారు.తమ పార్టీ నీతికి, నిజాయతీకి నిలబడటమే కాదు, అక్రమాలపై రౌడీఇజం, గూండాయిజంపై తిరగబడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా ప్రతినిధులు వసుంధర, బి.వి.అరుణ, నాగలక్ష్మి, అధికార ప్రతినిధి కొడాలి ఏకాంబరం, రాష్ట్ర కార్యదర్శి పి. రవి కిరణ్, దక్షిణా మూర్తి డిమాండు చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం చెల్లించాలని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రాఘురామ్ అన్నారు. మంగళవారం విజయవాడ ఆటోనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో విద్యార్థి సంఘర్షణ పేరుతో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ శ్రవణ్ అమరణ నిరాహారదీక్ష 3వ రోజు చేరుకుంది. విజయవాడ పార్లమెంట్ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని)తో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నాగ శ్రావణ్ దీక్షకు కూర్చోవడం జరిగిందన్నారు, జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విద్యారంగం పాటు అన్ని రంగాలు విధ్వంసానికి గురైందని, ప్రత్యేకంగా భవిష్యత్ తరాలకి ఒక మంచి మార్గాన్ని చూపించాల్సిన ప్రభుత్వం ఈ విద్యారంగంలో పిల్లలని అత్యంత దారుణమైన పరిస్థితుల్లో నెట్టివేయడం జరిగిందన్నారు, గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రత్యేకించి ఈ విద్యా రంగాన్ని, విద్యార్థులకి కావలసిన వసతుల్ని, వాళ్ల పురోహిభివృద్ధికి ముందుకెళ్లే స్థితిలో అనేకమైన చర్యల్ని పోల్చిచూసినట్లయితే జగన్ ప్రభుత్వం చేస్తున్నది విధ్వంసమిది, కేవలం మొత్తం సమాజంలో ఓట్ల కోసం తప్ప ఎక్కడైనా సరే వాళ్లు తీసుకున్న ప్రతి చర్య ఓట్ల కోసమే తప్ప మరొక దూరదృష్టితో కాదన్నారు.

మహిళా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సంబంధించిన విషయాలపై అవగాహన కలిగించేలా రూపొందించిన పోస్టర్‌ను మంగళవారం జిల్లా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు కార్యాలయంలో ఆ శాఖ డైరెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం, బాలలపై లింగిక వేధింపులను అరికట్టడం, సమాన అవకాశాలు - సమాన అధికారాలు, మహిళల ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తూ మనస్వినీ మనసుతో విని సామూహిక డిస్కషన్లు ద్వారా మహిళల సమస్యలను కౌన్సిలింగ్ ద్వారా అరికట్టడం"బేటీ బచావో - బేటీ పఢావో" గర్భస్థ ఆడశిశువులను కాపాడుదాం బంగారు సమాజాన్ని నిర్మిద్దాం ఆడపిల్లల్ని బ్రతికించు ఆడపిల్లల్ని చదివించు అనే నినాదాలతో పోస్టర్‌ను రూపొందించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు ప్రాంతం ఆర్‌జేడీశైలజ, ఏడీ శ్రీలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా డీడబ్ల్యు అండ్ సీడబ్ల్యు ఈఓ జి. ఉమా దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులు సీఎంవీఆర్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కేవలం డిజిటల్ డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను రహదారి భద్రతకు ఉన్న మార్గదర్శకాలకు వ్యతిరేకంగా జారీచేస్తూ చట్టఉల్లంఘనకు పాల్పడుతున్నారని సీఎంవీఆర్‌కు అనుగుణంగా లేవని కేంద్రప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ రహదారి భద్రతా మండలి సభ్యుడు డాక్టర్ కమల్ సోయ ఆరోపించారు. మంగళవారం గాంధీనగర్‌లోని ఒక హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ రవాణాశాఖ ద్వారా జారీ చేస్తున్న డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లు సీఎంవీఆర్‌కు అనుగుణంగా జరగటంలేదన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను భౌతిక రూపంలో (లామినేటెడి కార్డు లేదా స్మార్ట్ కార్డు) జారీ చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా, ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ చట్టపరమైన ఆదేశాలు, మార్గదర్శకాలను పట్టించుకోకుండా కేవలం డిజిటల్- పత్రాలను జారీ చేస్తూనే ఉందన్నారు. మోర్త్ స్పష్టంగా ఇచ్చిన మార్గదర్శకాలను ప్రస్తావిస్తూ.. సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ 1989లో పేర్కొన్న విధంగా డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను భౌతిక రూపంలో జారీ చేయాల్సిన చట్టపరమైన అవశ్యకతను ఉందన్నారు. 2023 జులై 18, 2024 ఫిబ్రవరి 9 తేదీలలో మోర్త్ జారీచేసిన వివరణలు ఈ నిబంధనలను పాటించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖతో సంప్రదింపులు జరపాలని డాక్టర్ సోయ్ కోరుతున్నారు డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను భౌతిక రూపంలో (చిత్రో గానీ, లేకుండా గానీ) జారీ చేయడం.డిజిలాకర్ వంటి ప్లాట్ ఫాంలలో సురక్షితంగా ఉంచడానికి భౌతిక పత్రాలతో పాటు డిజిటల్ డాక్యుమెంట్లను ఆధునిక పద్ధతులకు అనుగుణంగా జారీ చేయడం,ఆంధ్రప్రదేశ్ రోడ్లపై ప్రాణాలను చట్టపరమైన సమగ్రతను కాపాడుతూ, ఈ చట్టవిరుద్ధ ఆచారాన్ని పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల కవాతు

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల పట్టణం లో పారా మిలటరీ దళాలు మరియు రూరల్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో ఓసి క్లబ్ నుంచి చెవిటి కల్లు సెంటర్ మీదగా అరుంధతి కాలనీ పెద్ద బజార్ జుజ్జూర్ రోడ్ వసంత కాలనీ మోడల్ కాలనీ తదితర ప్రాంతాలలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడు తూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని సిపి కాంతిరాణా టాటా ఆదేశాల మేరకు ఏసిపి రవి కిరణ్ సారథ్యంలో రూరల్ పరిధిలోని కంచికచర్ల వీరులపాడు చందర్ల పాడు స్టేషన్ లో సిబ్బందితో పాటు పార మిలటరీ దళాలతో పోలీస్ కవాతు కంచిక చర్ల పట్టణంలో నిర్వహించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసు కుంటున్నామని సమస్యాత్మకమైన గ్రామా లను గుర్తించామని గత ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అలజడులు సృష్టించే వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించడం జరిగిందని ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా వారికి పోలీస్ అండగా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం, ఎస్సై 2 హైమావతి, వీరులపాడు ఎస్సై మహాలక్ష్మణుడు, చందర్లపాడు ఎస్ఐ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ది ఉర్దూ స్టూడెంట్స్ అండ్ టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహ కాలు అందించారు. మంగళవారం విజయవాడ అరండల్‌పేటలోని ఏపీజె అబ్దుల్ కలామ్ యంసీ ఉర్దూ హైస్కూల్ ప్రాంగణంలో ఫౌండర్ ఖాదర్ షరీఫ్ ఆశీస్సులతో అంజద్ హుస్సేన్ , సెక్రటరీ యండీ.హుస్సేన్ అధ్యక్షతన విద్యార్థులకు ప్రోత్సాహకాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాకీర్ హుస్సేన్ హాజరైయ్యారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కాలేజీలో ఉర్దూ మీడియం చదివే విద్యార్థులకు అడ్మిషన్, పరీక్ష ఫీజు నిమిత్తం రూ.15వేలు అందించారు. కబేళా సెంటర్‌లోని ప్రభుత్వ ఉర్దూ కళాశాల విద్యార్థులకు ఫీజు నిమిత్తం రూ.6వేలు చెల్లించారు. భ్రమరాంబపురం యంఏ.యంసీ ఉర్దూ అప్పర్ ప్రీమరీ విద్యార్థులకు ఆటో ఛార్జీలకు రూ.30వేలు, స్కూల్ విద్యార్థులకు రూ30వేలు, నాలుగు పాఠశాలలోని విద్యా వాలంటీర్లకు గౌరవవేతనం నిమిత్తం రూ.33వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ స్టూడెంట్స్ అండ్ టీచర్స్ ప్రధానోపాధ్యా యులు మధుసూథనరావు, ఉపాధ్యక్షులు నసీమా బేగం, ప్రెస్ అండ్ పబ్లిసిటీ సెక్రటరీ ముహమ్మద్ రఫీ, సొసైటీ ట్రెజరర్ షేక్.కరీముల్లా,, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరునాళ్లకు సిద్ధంగా సంగమేశ్వరాలయం

విశాలాంధ్ర-నందిగామ: దక్షిణ కాశీగా పేరుగాంచిన నందిగామ మండలం దామలూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమే శ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి కళ్యాణ మహోత్స వ తిరణా లకు సర్వాంగ సుందరంగా ముస్తా బవుతుంది. అతి ప్రాచీన శివాలయాలలో ఒకటైన సంగమేశ్వర స్వామి ఆలయం సమీపమున వైరా కట్టేరు దక్షిణ వాహణిగా ప్రవహిస్తూ రెండు నదుల కలయిక తో కూడలిగా ప్రసిద్ధి చెందింది, పూర్వం ఈ ప్రాంతం అడవులతో నది ప్రవాహాలతో మునులకు తపస్సు చేసుకునే పవిత్ర స్థలం గా ప్రసిద్ధి చెందింది, కశ్యప మహాముని తపస్సు చేస్తూ కూడలి సంగమం వద్ద ఈశ్వరుడిని ప్రతిష్టించి సంగమేశ్వరుడు గా భక్తుల కోర్కెలు తీర్చే సంఘమయ్యేగా, జంగమయ్యగా పూజలు అందుకుంటున్నా రు.రాజా వెంకటాద్రి నాయుడు జమీన్ కాలంలో స్వామివారికి ఆలయ అభివృద్ధి కొంత భూమిని సమర్పించి ఆలయ అభివృద్ధిలో తన భక్తిని చాటుకు న్నాడని ఆ ప్రాంత వాసుల విశ్వాసం, మహాశివరాత్రి సందర్భంగా జరిగే నాలుగు రోజులు తిరణాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కు బడులు తీర్చుకునేందుకు తరలివస్తారు, సంగమేశ్వర స్వామి ఆలయాన్ని రంగులతో విద్యుత్ దీప కాంతులతో, స్వామివారిని దర్శించుకునేం దుకు ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్,ఆలయ కమిటీ చైర్మన్ కనగాల వెంకటేశ్వరావు, ధర్మకర్తల మండలి సభ్యులు నిర్వహిస్తున్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా మార్చి 4 నుండి 10వ తారీకు వరకు నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం కంచిక చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో గొట్టు ముక్కల రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టినభవన నిర్మాణ కార్మికులు. ఇసుక అక్రమ రవాణా అని అరికట్టి ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఎన్నికలతో సంబంధం లేకుండా నిర్మాణాలన్నింటికీ ఇసుక అందే విధంగా చర్యలు తీసుకోవాలి 2009 నుండి 2019 వరకు భవన నిర్మాణ కార్మికులకు ఏ ప్రమాదాలు జరిగినా సంక్షేమ బోర్డు నుండి నష్టపరిహారాలు ఆర్థిక సహాయాలు అందు తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 2019లో అధికారంలోకి రాగానే నవరత్నాల పేరు చెప్పి భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్న సంక్షేమ పథకాలను 1214 సర్క్యులర్ ను అమలు చేసి సంక్షేమ పథకాలను నిలిపివేసిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జి.కృష్ణారెడ్డి, కంచికచర్ల మండల కార్యదర్శి కాశిబోయిన రాంబాబు, కంచికచర్ల మండలం నాయకులు కంభంపాటి శ్రీనివాసరావు, బడేటి దాసు, కంభంపాటి మాధవరావు,దూళ్ళ సాయి, చింతకుంట్ల రామారావు, మరియు భావన నిర్మాణ కార్మికులు మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

9న ప్రజా సోషలిస్ట్ కూటమి రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేని రాష్ట్రంగా దేశంలోనే గుర్తింపు లభించటం అంటే మనం ఎంత దుర్భర పరిస్థితిలో ఉన్నామొ ప్రజలు గుర్తించాలని మరలా ఇటువంటి ప్రభుత్వం అధికారంలోకి రాకుండా చేయటం మరొపక్క టిడిపి,జనసేన పార్టీలు కుడా రాష్ట ప్రయోజనాలు కంటే వారి స్వప్రయోజనాలు కోసమే కలయిక జరిగిందని ఇటువంటి పరిస్థితుల్లో రాష్టానికి ప్రజలకు మంచి జరగాలి అంటే ఉద్దేశంతో పలు చిన్న పార్టీలను కలుపుకుని ప్రజా సోష్టలిస్ట్ కూటమిగా ఏర్పడినాము రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీ చేయబోతున్నామని మతను అదరించాలని మన రామరాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,కూటమి అధ్యక్షులు ఎమ్.కె.యన్. ధనుష్, ఉపాధ్యక్షులు లామ్ జై బాబు తెలిపారు.మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి అధ్వర్యంలో ఈనెల 9న నందిగామలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్రంలో దళిత గిరిజనులపై దాడులు, హత్యలు అక్రమ కేసులు పెరిగాయన్నారు. రాష్టాఅభివృద్ధి కుంటూ పడిందని, సమాజం విలువలు దిగజారి ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగం అసలు అమలు జరగటం లేదన్నారు.జనాభా లెక్కలు ప్రకారం ఏ కుల జనాభా ఎంతో ఆ కులానికి అంతేవాట కల్పించాలని, మన రామరాజ్యం పార్టీ రాముడు పేరుతోనే మరో దేవత పేరుతోనో ఓట్లు అడగదన్నారు. రాష్ట్రంలో, దేశంలో పౌర సమాజానికి నాణ్యమైన జీవితాన్ని అందించేందుకు నాణ్యమైన విద్యా, వైద్యం అందించేందుకు దేశంలో ఒక గొప్ప సమాజ మార్పుకు కృషి చేస్తుందన్నారు. దేశంలో లౌకికవాదం, సోషలిజం వంటి అవసరాలు రాజ్యాంగం కల్పిస్తే వాటిని తొలగించాలని కొంతమంది కుట్రలు చేస్తున్నారని అన్నారు.ఏపికి ప్రత్యేక హెూదా, విభజన చట్టం హామీలు సాధనకోసం అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు కలసి కూటమిగా ఏర్పడిన ప్రజా సోషలిస్టు కూటమి పోటీ చేసే అన్ని స్థానాల సభ్యులను గెలిపించాలని అన్నారు. సోషలిస్టు భావాలు ఉన్న దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రిని ఎన్నికపై కసరత్తు చేస్తున్నామని తెలిపారు. దీనిపై సమగ్రచర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కొరగంటి హనుమంతరావు, కె.రమేష్,న్యాయవాది పొదిలి వెంకట్రావు,తదితరులు పాల్గొన్నారు.

దూదేకులకు ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నూర్ భాషా దూదేకుల ముస్లీంలకు రావలసిన పదవులు ముస్లింలకు కేటాయిస్తూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారని రానున్న ఎన్నికల్లో అయినా తమకు న్యాయ్యబద్దంగా రావలసిన వాటిని అమలు చేయాలని నూర్ భాషా దూదేకుల ముస్లిం హక్కుల సాధన సమితి అధ్యక్షులు షేక్.షాన వాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో దూదేకుల ముస్లిం హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఒక సమావేశం నిర్వహించారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు షేక్.షాన వాజ్ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత వెనుకబాటుకు గురి అయిన సామాజిక వర్గం నూర్ భాషా దూదేకుల ముస్లింలు 25 లక్షల మంది ఉన్నారన్నారు.కులాలు వారిగా తాము ఓటింగ్ 2% ఉన్నామని కానీ నేటి రాజకీయ పార్టీలు మాకు ఎంపీ, ఎమ్మెల్యే లేదా రాజ్యసభ శాసన సభ స్థానాలు కేటాయించడం లేదని నామినేట్ పోస్టుల్లో కనీసం మా గురించి పట్టించుకునే పాపాన లేదని ఎక్కడో ఒకచోట ఒకటి ఆరా పదవులు కేటాయిస్తున్న మా వాటా పదవులు కూడా అగ్రవర్ణం ముస్లింలకు కేటాయిస్తూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారు. ఈ నాటికి మా కులం పేరు పెట్టి సినిమాలో సీరియస్ లో కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు అలాంటి వారిపై ఎస్సీ,ఎస్టీ కఠిన చట్టాలను అమలు పరచాలని కోరారు. జస్టిస్ రాజేంద్ర సచార్ కమిటీ నివేదికను అమలుపరచాలి ఓ.బి.సి వర్గీకరణ,బీసీ సబ్ ప్లాన్ విషయం లో జస్టిస్ రోహిణి కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. దూదేకుల నూర్ భాషా ముస్లింల శాశ్వత జీ.వో సాధన,నేటికి కులవృత్తికి నిరంతరంగా సాగిస్తున్న వారికి 50 సంవత్సరాల నిండిన వారికి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ అమలు చేయాలి. బుర్రకథ పితామహుడు పద్మశ్రీ పింజారి నాజర్ కాంస్య విగ్రహ ఏర్పాటు, ఎడ్యుకేషన్ దూదేకుల విద్యార్థిని విద్యార్థులకు ఐదు శాతం రిజర్వేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే.ఖాషిమ్, సుంకేసుల ఖాదర్ భాషా ఎస్.ఖాషిమ్ వలీ,షేక్ జలీల్, కే.మస్తాన్ వలి ,ఎస్.కే రియాజ్,అబ్దుల్ రజాక్,నూర్ భాషా,హుస్సేన్ షేక్ ,ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **NAVURU INIDIRA PRIYA DARSINI W/o. Navuru Naveen Kumar,** (Old name) resident of D. No. 77-149-20, Plot No. 198. A.Udayogi Nagar, Opp. Assembly Church, Rajeev Nagar Road, Kandrika 520015, Vijayawada, NTR District. A.P. I have changed my name as **ARAVA INIDIRA PRIYA DARSINI W/o. Navuru Naveen Kumar,** (New name) Henceforth I am being called as **ARAVA INIDIRA PRIYA DARSINI** for all practical purposes.

CHANGE OF NAME

I,Pasupulati Laxmi (Old Name) W/o.Pasupuleti Sita Rama Prasad Resident of D.No.59-6-16/2, Flat No:203, Kanchukota Apartments, KanchukotavariStreet, RamachandraNagar, Vijayawada, NTR District-520008, A.P. I have changed my name as **PASUPULETI LAXMI** (New Name), W/o Pasupuleti Sita Rama Prasad. Hereafter my name is known as **PASUPULETI LAXMI** W/o Pasupuleti Sita Rama Prasad.

మహిళా ఉద్యోగుల ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వేలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు ఆరోగ్య విషయాల్లో అశ్రద్ధగా ఉండరాదని కొన్ని సమయాల్లో అది ప్రాణాంతకంగా మారుతుందని పలువురు వైద్యులు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం రైల్వే ఆడిటోరియంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. మహిళలకు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం పాప్ స్మియర్ పరీక్ష కూడా నిర్వహించారు.అడిషనల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్స్ డాక్టర్ ఎం. జైదీప్,డాక్టర్ ఎల్. రవికాంత్,పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బందితో కలిసి మెడికల్ హెల్త్ క్యాంపును ప్రారంభించారు.ఈ శిబిరంలో అమెరికన్ ఆంకాలజీ ఆంకాలజిస్ట్ డాక్టర్ అనిలా పట్‌బండ్ల, కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రుధ్వి శ్రీనివాస్,సన్‌రైజ్ హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ సుజని ప్రత్యేకంగా విచ్చేశారు. డాక్టర్ ఎం. జైదీప్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు ప్రాథమిక సాధారణ తనిఖీల కోసం రైల్వే ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.బిపి, షుగర్,కొలెస్ట్రాల్ వంటి ముఖ్యమైన వాటిని తప్పనిసరిగా పర్యవేక్షించాలని సిబ్బందికి ఆయన సూచించారు.వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.మహిళా సిబ్బందికి కాలేయ పనితీరు పరీక్షలు,

మూత్రపిండ పనితీరు పరీక్షలు, కొలెస్ట్రాల్ కంప్లీట్ బ్లడ్ కౌంట్, షుగర్ లెవల్స్,ఈసిజి, కార్డియోలాజికల్ డయాగ్నస్టిక్ పరీక్షలు 2డి ఎకో, జనరల్ మెడిసిన్ & గైనకాలజీ కన్సల్టేషన్‌లను ఏర్పాటు చేశారు. అసాధారణ నివేదికలతో గుర్తించబడిన సిబ్బంది తదుపరి మూల్యాంకనం మరియు స్క్రీనింగ్ కోసం పంపబడతారు. ఎఐఐ బృందం 43 మంది మహిళా ఉద్యోగులకు పిఎపి స్మెర్ పరీక్షను నిర్వహించారు.డాక్టర్ ప్రుధ్వీ శ్రీనివాస్, కార్డియాలజిస్ట్, డాక్టర్ సుజని, గైనకాలజిస్ట్ సన్‌రైజ్ హాస్పిటల్స్, డాక్టర్ హసీనా బేగం, ఫిజీషియన్ రైల్వే హాస్పిటల్ హెల్త్ క్యాంపు కార్యక్రమాలను చురుగ్గా పర్యవేక్షించారు. అనంతరం సాయంత్రం జాక్ ఎన్ జిల్‌లో మహిళా ఉద్యోగుల కోసం "విక్షిత్ భారత్-విక్షిత్ రైల్ 2047లో మహిళలు" అనే అంశంపై వ్యాసరచన పోటీలు, పోస్టర్ మేకింగ్, స్కెచ్/డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఆర్‌డీపీఓ ఆనంద్ కట్టా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2024 సందర్భంగా డివిజన్‌లో వ్యాసరచన, పోస్టర్‌ల తయారీ, డ్రాయింగ్ పోటీలు, ఫన్ ఫియస్టా గేమ్స్, టాలెంట్ షోలు, వైద్య ఆరోగ్య శిబిరం, మహిళలపై వాకథాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రత, నుక్కడ్ నాటకాలు,ఆత్మరక్షణ వర్క్‌షాప్‌లు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2024 దృష్ట్యా, అన్ని రంగాలలో మహిళా సాధికారతను ప్రోత్సహించడానికి,జరుపుకోవడానికి అన్ని విభాగాల నుండి విస్తృత భాగస్వామ్యంతో ఈ విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవార్డులు అందజేస్తామన్నారు.

ప్రొఫెసర్ మద్దుకు అకడమిక్ టైటాన్ అవార్డు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మద్దు కామరాజు బోధనా పరంగా మరియు పరిశోధనా రంగంలో నిరంతరం కృషి చేస్తూ విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణల స్ఫూర్తి రగిలిస్తున్నందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ మెడికల్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చర్స్ సొసైటీ నుండి అకడమిక్ టైటాన్ అచీవ్మెంట్ అవార్డు పొందారు. గత కొన్ని సంవత్సరాలుగా కళాశాలలో వివిధ స్థాయిలలో సేవలందిస్తూ ప్రస్తుతం అకడమిక్ స్ట్రెంగ్థనింగ్ అండ్ అడ్వాన్స్మెంట్ డైరెక్టర్ గా ఉన్న ప్రొఫెసర్ (డాక్టర్) మద్దు కామరాజుకు ఏ.ఐ.ఎం.ఈ.ఆర్. సొసైటీ నుండి అకడమిక్ టైటాన్ అచీవ్మెంట్ అవార్డు రావడం హర్షించదగ్గ విషయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. విద్యా సంబంధిత విషయాల్లో సుస్థిరమైన, శ్రేష్టమైన స్మారక సాధనలు, సహకారం, సమర్థవంతమైన అలసిపోని నిరంతర విద్యా విషయక జ్ఞానం, అన్వేషణ, ఆవిష్కరణ, విజయాలను సర్వేల ద్వారా గుర్తించి స్మారకంగా ఈ అవార్డును ప్రకటించిన విషయ ధృవీకరణ పత్రాన్ని ఏ.ఐ.ఎం.ఈ.ఆర్. సొసైటీ అధ్యక్షులు డి. సాయి సతీష్ అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. హైదరాబాద్ లోని సి.ఎం.ఆర్. టెక్నికల్ క్యాంపస్ వేదికగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల అనగాని, ఏ.ఐ.ఎం.ఈ.ఆర్.సొసైటీ అధ్యక్షులు డి.సాయి సతీష్ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించినట్లు అకడమిక్ టైటాన్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ మద్దు కామరాజు తెలిపారు. డైరెక్టర్ ఏ.ఎస్.అండ్.ఏ. డాక్టర్ మద్దు కామరాజుకు ఈ అవార్డు రావడం పట్ల కళాశాల యాజమాన్యం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, పి.జి.సి.అర్.డి. డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, ఈ.సి.ఈ. విభాగాధిపతి డాక్టర్ బి. రాజశేఖర్, వివిధ విభాగాధిపతులు, మెంటర్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్త పరచి శుభాభినందనలు తెలియజేశారు.

లయన్స్ క్లబ్ విస్తృత సేవలు

విశాలాంధ్ర-చల్లపల్లి: లయన్స్ క్లబ్ ప్రపంచ దేశాల్లో విస్తృత సేవలు చేస్తోందని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ జె.ఎన్.శంకర గుప్తా అన్నారు. మంగళవారం చల్లపల్లిలోని క్లబ్ కార్యాలయంలో జిల్లా గవర్నర్ అధికారిక పర్యటన, సమావేశం జరిగాయి. ఈ సందర్భంగా శంకరగుప్తా మాట్లాడుతూ క్రమశిక్షణ, ప్రణాళికతో క్రమంతప్పకుండా సమాజ సేవా కార్యక్రమాలు చేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీ.ఆర్.కే నగర్ సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మోపిదేవి వెంకటేశ్వరరావు, కార్యదర్శి రాయపాటి రాధాకృష్ణ, క్లబ్ పెద్దలు నర్రా సాయిబాబు, తగిరిశ సాంబశివరావు, ఎస్.జీ.ఏ బాషా, కోసూరు శివాజీ, కొల్లిపర మధు, ఎంవీ కృష్ణారావు, అడపా గురవయ్య పాల్గొన్నారు.

జగన్‌కు మద్దతుగా నిలవండి : ఉప్పాల రాము

విశాలాంధ్ర-పెడన : సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలవాలని పెడన నియోజకవర్గం వైసీపీ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా దీవెన కార్యక్రమంలో రాము కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల. హారిక మంగళవారం లంకల కలవగుంట, ఉరిమి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గడప గడపను సందర్శిస్తూ ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి మీ మద్దతు ఇవ్వాలని కోరారు. మీ అమూల్యమైన ఓటు ను ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

పెడన బేడా(బుడగ)జంగం సంఘం కమిటీ అధ్యక్షుడిగా పస్తం

విశాలాంధ్ర-పెడన : పెడన స్థానిక బేడా(బుడగ)జంగం సంఘం వెల్ఫేర్ సొసైటీ కమిటీ హాల్ లో మంగళవారం బీబీజే సంఘ పెద్దలు, మరియు స్థానిక బేడా(బుడగ)జంగం సంఘం 600మంది ప్రజల సమక్షంలో నూతన అధ్యక్షులు గా పస్తం వాకలయ్యని ఎన్నికున్నారు. ఈ సందర్భంగా వాకలయ్య మాట్లాడుతూ పెడన బేడా(బుడగ)జంగం సంఘం పెద్దలు, ప్రజలు ఈ కమిటీలో నన్ను ఎన్నుకోవడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. ఈబేడా(బుడగ)జంగం కమిటీని అభివృద్ధి పదంలో అన్ని రంగాలలో నడిపిస్తు ఆర్థికంగా, రాజకీయంగా, ఈ వెనుక బడిన ఈ కులాన్ని పెడన లో అభివృద్ధి దిశగా పయనం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు తగినట్లు ఈ కమిటీ ని ముందుకు తీసుకుని వెళ్ళేవిధంగా ఈ పదవికి అన్ని రకాలుగా న్యాయం చేసి ఈ బేడా(బుడగ)జంగం కమిటీ కోసం అహర్నిశలు కష్టపడతానని అధ్యక్షులు తెలిపారు. ఈ నూతన కమిటీలో ప్రెసిడెంట్ పస్తం వాకలయ్య,వైస్ ప్రెసిడెంట్ సిరిగిరి విజయరాజు,సెక్రటరీ పస్తం పైడేశ్వరావు, జాయింట్ సెక్రటరీ బైలపాటి నాని, కోశాధికారి పస్తం అబ్రహం,సలహాదారులు పస్తం మహాలక్షుముడు, బైలపాటి తుకరం, సభ్యులు పుట్ట సురేష్, కళ్యాణి దాసు, పస్తం సుందరబాబు, టేకు రాజశేఖర్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బేడా(బుడగ)జంగం హక్కుల పోరాట సమితి కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ సిరిగిరి నాంచారయ్య కమిటీ పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

7న ఎం జె నాయుడు హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ ఎం జె నాయుడు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 7 వ తేదీన సూర్యరావు పేటలోని హాస్పటల్ ప్రాంగణంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ ఎం జె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 9 గంటలనుండి ప్రారంభమయ్యే ఈ శిబిరం లో మహిళలకు ఎముకల సాంద్రత (బి ఎం డి) పరీక్షలు చేస్తామని చెప్పారు. పరీక్షలు అనంతరం వైద్యులు తగిన సలహాలు, సూచనలు అందిస్తారని తెలియజేసారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా తమ హాస్పటల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఏడాది అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని నగర మహిళలు సద్వినియోగం చేసుకోగలరు. వివరాలకు 9640133302 ఈ నంబర్ ను సంప్రదించగలరని కోరారు

9న దివ్యాంగుల మహాగర్జన

విశాలాంధ్ర-గన్నవరం : వికలాంగులకు,వితంతులకు రు 6000 వేలు పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి యం ఆర్ పి ఎస్ జాతీయ కోర్ కమిటీ చెర్మాన్ అందే రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. మంగళవారం గన్నవారాం ప్రెస్ క్లబ్ కార్యలయంలో విలేఖర్ల సమావేశంలోఆయన మాట్లాడుతూ రాష్టంలో 95వేల మంది వికలాంగులకు వివిధ కారణాలతో పెన్షన్ తొలగించారని విమర్శించారు. వికలాంగులకు 21డిమెండ్ లు సాధనకోసం ఈ నెల 9 న జరిగే వికలాంగుల అమరావతిలో జరిగే మహాగర్జన వేలాదిగా తరలిరావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో య ఆర్,పి ఎస్ రాష్ట నాయకులు రాష్ట మహిళ అధ్యక్షురాలు సుజాత, ప్రధాన కార్యదర్శి ఏలీషా, కూచిపూడి సత్యం మాదిగ,మంద వెంకటేశ్వర మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్యక్రమానికి టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా తెలుగుదేశం, జనసేన కుటమి ఆధ్వర్యంలో జరగబోయే జయహో బిసి సభకు అవనిగడ్డ నుండి తెలుగుదేశం పార్టీ బిసి నేతలు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబులు తెలుగుదేశం, జనసేన జెండాలను ఊపి ర్యాలీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ నేతలు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల సమగ్రాభివృద్ధి, సమాజిక న్యాయమే లక్ష్యంగా టిడిపి, జనసేన పార్టీలు ఉమ్మడిగా బిసి డిక్లరేషన్ ప్రకటించనున్నాయని ఎన్నికల మానిఫెస్టోలో పలు అంశాలను ప్రస్తావిస్తూ టిడిపి, జనసేన పార్టీల అధినేతలు బిసి డిక్లరేషన్ రూపొందించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టిన నాటి నుండి వెన్నుదన్నుగా నిలుస్తున్న బిసిలకు టిడిపి అధికార ప్రాధాన్యం కల్పిస్తూ వచ్చిందని బిసిల రాజకీయ ఎదుగుదల కోసం తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు స్థానిక సంస్థలలో వారికి తొలిసారిగా 24 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. చంద్రబాబు బిసిల రిజర్వేషన్‌ను 34 శాతం పెంచారని, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత రిజర్వేషన్ 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి బిసిలను రాజ్యాధికారానికి దూరం చేసి రాష్ట్రంలోని బిసిలకు దగా చేశారన్నారు. తరలి వెళ్ళిన నేతల్లో జిల్లా టిడిపి ఎస్.సి సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, బిసి నేతలు, గోళ్ళ సుబ్బయ్య, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, కొప్పనాతి సత్యనారాయణ,మొగల్ మురాద్, దావు మల్లిఖార్జున్, బడె సుబ్బారావులతో పాటు పెద్ద ఎత్తున పార్టీ నేతలు ఉన్నారు.

మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 8 వ తేది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అవనిగడ్డ ఆర్.టి.సి డిపో వారు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతురావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అవనిగడ్డ డిపో నుండి 20 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని పెదకళ్ళేపల్లి తిరునాళ్ళకు అవనిగడ్డ నుండి పెదకళ్ళేపల్లి, చల్లపల్లి నుండి పెదకళ్ళేపల్లి కు బస్సులను నడపడం జరుగుతుందని, ఈ నెల 7,8 తేదీలలో ప్రత్యేక సర్వీసులు నడపడం జరుగుతుందని కావున భక్తులు, ప్రజలు ఈ సర్వీసులను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

విమర్శలు చేసిన వైసీపీ ముస్లీం నాయకులు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక శరత్ దియేటర్‌లోని వైసిపి కార్యాలయంలో మైనార్టీ నాయకులు షేక్ బాజీ, అలీబేగ్, సయ్యద్, సర్దార్ బేగ్, మహ్మద్ ఖాసీం(అబూ)లు మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరావు(నాని) పేరు ఎత్తే అర్హత లేని పిల్ల బచ్చాలు టిడిపి ముస్లీం మైనార్టీ నాయకులన్నారు. షాదీ ఖానా, చౌక్ మసీదు షాపుల నిర్మాణాలు ఆగిపోవడానికి కారకులు టిడిపి నాయకులు కాదన్నారు. మైనార్టీలు నివసించే 10, 11, 12 వార్డుల్లో వైఎస్ఆర్‌కి భారీ మెజార్టీ వస్తుందన్నారు. వంద కోట్లు తెచ్చిన రాము వద్ద పాలేరు పని చేయలేక బయటి వచ్చారన్నారు. అతి కొద్ది కాలంలో రాము కోట్లు ఎలా సంపాదించాడు, డల్లాస్ లోని తన గెస్ట్‌హౌస్ లో ఆయన చేస్తున్న వ్యాపారాలు ఎంటో చేప్పాలన్నారు. ఈ సమావేశంలో రజాక్ బాషా, కాజ బెగ్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ సప్తమ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-చల్లపల్లి : స్థానిక నిమ్మలతోటలోని శ్రీహరి హర పుత్ర అయ్యప్పస్వామి వారి సప్తమ ప్రతిష్టా మహొత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఆదివారం నుంచీ మూడు రోజులుగా ప్రతిష్టామహొత్సవ వార్షికోత్సవాలు జరుగుతుండగా, చివరి రోజైన మంగళవారం ముద్రాంగ అర్చన, మహాగణపతి హెూమం, అయ్యప్పస్వామికి నవ ద్రవ్య అభిషేకములు, దివ్య అలంకరణ, దర్శనం, మాలికాపురతమ్మ అమ్మవారికి భగవతీ స్వరూపముగా లలితా సహస్రనామార్చన, నవవిద హారతులు, హరివరాసనం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కాలభైరవ ఉపాసకులు, ఆలయ ప్రధాన అర్చకులు భాను సంభూద్రిచే పూజా కార్యక్రమాలు జరుగ్గా, ఆలయ వ్యవస్థాపకులు అన్నవరపు పాండురంగారావు, కమిటీ పెద్దలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం జరిగింది. మెహర్ శిష్యబృందం నృత్యప్రదర్శన ఆహుతులను అలరించింది.

అనాధాశ్రమ నిర్మాణానికి నాగార్జున విద్యాసంస్థ వితరణ

విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, యాజమాన్యం రూ.85 వేలు అందచేత

విశాలాంధ్ర-చల్లపల్లి : స్థానిక నిమ్మలతోటలోని సీయోను వృద్ధాశ్రమ నిర్మాణానికి రామానగరం నాగార్జున పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థ వితరణ అందచేసి ఔదార్యం చూపింది. విద్యార్థులు సైతం ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కరస్పాండెంట్ దోనేపూడి మురళీకృష్ణ, సతీమణి డాక్టర్ భవ్యజ్యోతి, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు అందరూ కలిసి మొత్తంగా రూ.85వేలను విరాళంగా అందచేశారు. మంగళవారం వృదాశ్రమానికి వచ్చి నిర్మాణపు పనులను పరిశీలించి నగదును ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావు దంపతులకు అందచేశారు. ఆశ్రమ నిర్మాణానికి సహకారం అందించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులకు భాస్కరరావు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనింగ్

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎన్టీఆర్ జిల్లా విభాగము యొక్క వన్డే బిగినర్స్ కోర్స్ ట్రెనింగు పటమట జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల లో రెండు రోజులు పాటు ట్రెనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం కి కోర్స్ డైరెక్టర్లుగా జిల్లా కోర్సు ఇన్చార్జి పి దాసు, కృష్ణాజిల్లా డి నాగేశ్వరరావు, ఎం పి యు పి ఎస్ కే అగ్రహారం జగ్గయ్యపేట మండలం హాజరై ఉపాధ్యాయులకు తగురు రీతిలో శిక్షణ ఇట్చారు. ముగింపు సభకు జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు హాజరై అన్ని పాఠశాలలోనూ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్థాపించి పిల్లలలో మంచి క్రమశిక్షణ అలవర్చుకొనుటకు కారణమై రాష్ట్రంలో మన జిల్లాను ప్రత్యేకమైన స్థానం నిలబెట్టాలన్నారు. విజయవాడ ఉప విద్యాశాఖ అధికారి, జిల్లా ఎడి అయినటువంటి కెవిఎన్ కుమార్ పిల్లలలో మంచి సేవా తత్వం నేర్పవలసిన కారణమైనటువంటి ఈ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కి అందరూ తగు ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. దీనికి రాష్ట్రస్థాయి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆర్గనైజేషన్ అయినటువంటి డి భాస్కర్, రజియా సుల్తానా, కృష్ణా జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ పీ. లలిత మోహన్ ఎన్టీఆర్ జిల్లా స్కౌట్ కమిషనర్ సివిఆర్ స్కూల్ హెడ్మాస్టర్ సిహెచ్.సుబ్రహ్మణ్యం, పడమటి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ సాగర్, అసిస్టెంట్ హెడ్మాస్టర్ సీతా రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆర్గనైజింగ్ కమిటీ దారం ప్రసాద్, వర కుమార్, శర్మ, ఎం అఖిల్, కొప్పుల సుగుణ రావు హాజరైనారు. ఈ కార్యక్రమము ఎన్టీఆర్ జిల్లా సెక్రెటరీ పి మురళి వందన సమర్పణలతో ముగిసినది.

జయహో బీసీ సభకు తరలివెళ్లిన చల్లపల్లి నేతలు

విశాలాంధ్ర-చల్లపల్లి : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయహెూ బీసీ భారీ బహిరంగ సభకు చల్లపల్లి నుంచీ టీడీపీ బీసీ సోదరులు తరలివెళ్లారు. చల్లపల్లి నుంచీ కార్లలో ర్యాలీగా వెళ్లగా, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్ ర్యాలీని ప్రారంభించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, నేతలు పరిశె మౌళి, బొర్రా అగ్గిరాముడు, గొరిపర్తి సుబ్బారావు, షేక్ నబీఘోరి, వీర్ల మధు, షేక్ సిలార్, కుంభా కృష్ణ, సుబ్బు, పఠాన్ జిలానీ తదితరులు సభకు వెళ్లిన వారిలో ఉన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-చల్లపల్లి : చేతుల్ని ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ విశ్రాంతమ్మ సూచించారు. పోషణ అభియాన్ సంబరాల్లో భాగంగా చల్లపల్లి మండలం రామానగరంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ ఆవరణలో హ్యాండ్ వాషింగ్ కార్యక్రమాన్ని మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ విశ్రాంతమ్మ మాట్లాడుతూ బాల బాలికలు ముఖ్యంగా కిషోర్ బాలికలు పోషకాలు కలిగిన ఆహారం తీసుకుంటే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులవుతారని అన్నారు. కార్యక్రమంలో సుజాత, లక్ష్మి, సరిత, ధనలక్ష్మి, లీలావతిలతోపాటు లక్ష్మీపురం మహిళా పోలీస్ అనూష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రెస్టీజ్ నకిలీ ఉత్పత్తులపై అప్రమత్తం

విశాలాంధ్ర-విజయవాడ: ప్రెస్టీజ్ నకిలీ ఉత్పత్తులపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, తమ అధికృత డీలర్ వద్దనుండి మాత్రమే ఆయా వస్తువులు కొనుగోలు చేయాలని టీటీకే ప్రెస్టీజ్ విజయవాడ ప్రతినిధి కోరారు. విజయవాడలో ప్రెస్టీజ్ నకిలీ ఉత్పత్తుల అమ్మకాలపై వచ్చిన ఫిర్యాదులు మేరకు మంగళవారం టిటికే ప్రెస్టీజ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించమన్నారు. పోలీసులు విజిలెన్స్ అధికారుల సహాయంతో నిర్వహించిన తనిఖీలలో భాగంగా డూప్లికేట్ ప్రెస్టీజ్ పాపులర్ విజిల్స్, డీలక్స్ విజిల్స్, మిక్సర్ జార్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. విజయవాడలో మెసర్స్ సుజాత మెటల్ అనే హెూల్‌సేల్ సప్లైయింగ్ యూనిట్‌లో నకిలీ ఉత్పత్తులు అమ్ముతున్నట్టు కనుగొన్నామన్నారు. ఈ మేరకు పి. నారాయణమ్మ (ఎస్ ఐ) ఆధ్వర్యంలో కొణిపాకల గోపిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు చెప్పారు. విశ్వసనీయ ప్లాట్ ఫామ్స్, అధీకృత డీలర్లు, ప్రెస్టీజ్ ఎక్స్ క్లూజివ్ స్టోర్ల నుండి మాత్రమే ప్రామా ణికమైన ప్రెస్టీజ్ ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సిందిగా సూచించారు.

ఇంటి వద్దకే పాలన తెచ్చిన సీఎం జగన్ : వెలంపల్లి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఇంటి వద్దకే పాలన తెచ్చారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సెంట్రల్ నియోజకవర్గంలో జగనన్న రావాలి శ్రీనన్న కావాలి కార్యక్రమం 29వ డివిజన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వద్దేకే ప్రభుత్వాన్ని చేరువ చేసిన ఏకైక వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. జన్మభూమి కమిటీ పేరుతో ప్రజలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు.చంద్రబాబు హయాంలో టీడీపీ వారికి మంచి జరిగిందన్నారు జగనన్న హయాంలో పార్టీలకు అతీతంగా పరిపాలన చేస్తూ ప్రతి ఒక్కరికి పథకాలు ఇస్తున్నామన్నారు.ప్రజలందరూ కూడా జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి చేస్తామని తెలుపుతున్నారన్నారు.ఒక వారం రోజులలో మధుర నగర్ ఆర్ యు బి ని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను అక్కడిక్కడే పరిష్కరిస్తారం చేస్తున్నామని తెలిపారు.నియోజకవర్గంలో ఉన్న కాలువలను బాగు చేసేందుకు ఒక డీపీఆర్ తయారు చేస్తున్నామన్నారు.దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు.హత్య రాజకీయాలకు కేరాఫ్ అడ్రెస్ చంద్రబాబు అని అన్నారు.వంగవీటి మోహన్ రంగని హత్య చేయించింది టీడీపీనే అన్నారు.ఏనాడైనా చంద్రబాబు ఒంటరిగా పోటీ చేయాలేదన్నారు. నీచ రాజకీయాలు చేసేది, నోటి వెంట నిజాలు కూడా రావని చంద్రబాబుకు ముని శాపం ఉందన్నారు.బోండా ఉమని ఓడించడం కాయమని సవాలు విసిరారు.ప్రజలు బోండా ఉమా ని ప్రజలు అసహించుకుంటున్నారు.బీజేపీ లో ఉన్న నాయకులు టీడీపీ వ్యక్తులే అన్నారు.ఎంత మంది గుంపుగా వచ్చిన గెలిచేది జగన్ మోహన్ రెడ్డే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి 29వ డివిజన్ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.